# ప్రజా ముచ్చట
తెలుగు దినపత్రిక
మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



ప్రజా ముచ్చట తెలుగు దిన పత్రిక
**విలేకర్లు కావలెను**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
అనుభవం, ఆసక్తిగలవారు 99086 89674 లో సంప్రదించగలరు



హైదరాబాద్ | గురువారం,మే8.2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వెల: 1





# ఆపరేషన్ సిందూర్

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ

### పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా చర్య

- ఆపరేషన్ సిందూర్' పై కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ
- సరిహద్దు ఆవల 9 ఉగ్రవాద శిబిరాలపై భారత దళాల దాడులు
- ప్రణాళిక ప్రకారమే ఆపరేషన్, తప్పులు లేవన్న ప్రధాని

న్యూఢీల్లీ,మే7 భారత రక్షణ దళాలు చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" వివరాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం కేంద్ర కేబినెట్‌కు తెలియజేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా బుధవారం తెల్లవారుజామున సరిహద్దు అవతల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత దళాలు లక్షిత దాడులు నిర్వహించాయి. ఈ దాడులు ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారమే, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని ప్రధాని కేబినెట్‌కు తెలిపారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా ఈ సైనిక చర్య చేపట్టినట్లు ప్రధాని వివరించారు. భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయని, సాయుధ బలగాల వృత్తి నైపుణ్యం, దేశ భద్రత పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయమని మోదీ కొనియాడినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదంపై పోరులో ప్రధాని నాయకత్వానికి, సైన్యానికి కేబినెట్ మంత్రులు ఏకగ్రీవంగా మద్దతు పలికారు."ఆపరేషన్ సిందూర్" అనే సంకేత నామంతో జరిగిన ఈ దాడులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన మహిళలకు నివాళిగా ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టినట్లు తెలిసింది. "ఆపరేషన్ సిందూర్" అనే సంకేత నామంతో జరిగిన ఈ దాడులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన మహిళలకు నివాళిగా ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టినట్లు తెలిసింది. బుధవారం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో కలిసి భారత సాయుధ దళాలకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. బుధవారం



తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల మధ్య విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా ఈ దాడులు జరిపినట్లు వారు వెల్లడించారు. సరిహద్దు ఆవలి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులను ప్రవేశపెట్టే లాంచ్‌ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలను ధ్వంసం చేయడమే ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

## భారతీయుడిగా గర్వంగా ఉంది

- పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడి
- ఇది దేశ పౌరులందరూ ఏకతాటిపై నిలవాల్సిన సమయం
- రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- సాయంత్రం జరగనున్న మాక్ డ్రిల్‌ను స్వయంగా పర్యవేక్షించనున్న ముఖ్యమంత్రి
- ఢిల్లీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే హైదరాబాద్‌కు రావాలని సూచన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే7 పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనిక దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఒక భారతీయుడిగా తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి, జాతీయ ఐక్యతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో 'జైహింద్' అంటూ తన స్పందనను తెలియజేశారు.'ఆపరేషన్ సిందూర్' పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్ని ప్రభుత్వ విభాగాలను రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ రోజు సాయంత్రం రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని కూడా ఆయన స్వయంగా పర్యవేక్షించనున్నారు. రాష్ట్ర భద్రతా యంత్రాంగం సంసిద్ధతను సమీక్షించడమే ఈ పర్యవేక్షణ ఉద్దేశంగా తెలుస్తోంది.



## ఆపరేషన్ సిందూర్ విజయవంతం

- పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్'
- తొమ్మిది కీలక ఉగ్ర లక్ష్యాలు ధ్వంసం
- సైనిక చర్యను ప్రశంసించిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్యగా ఈ ఆపరేషన్

న్యూఢీల్లీ,మే7,(నిజంచెపుతాం) పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైంది. అత్యంత కచ్చితత్వంతో కూడిన ఈ సైనిక దాడిని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రశంసించారు. సాయుధ బలగాల ధైర్యసాహసాలను, కచ్చితమైన కార్యాచరణను వారు కొనియాడారు.

## పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు...

- బండ్లగూడలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా
- నిరసన చేపట్టిన ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకుల అరెస్ట్
- అక్రమ నిర్మాణాలపై సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం

హైదరాబాద్,మే7,(నిజం చెపుతాం) హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.






## భారత సైన్యంపై కేసీఆర్ ప్రశంసలు

**హైదరాబాద్,మే7,(నిజం చెపుతాం) ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఒక భారతీయుడిగా తాను గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదం సమూలంగా అంతం కావాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు."భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను" అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా అది ప్రపంచ మానవాళికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, దాని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని కచ్చితంగా అంతమొందించాలని ఉద్ఘాటించారు.ప్రపంచ శాంతి, సామరస్యాలు నెలకొనాలంటే ఉగ్రవాద నిర్మూలనకు సానుకూల దృక్పథంతో ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.**
అప్పుడే ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, శాంతిని స్థాపించగలమని తెలిపారు.

## భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు.. ఉగ్రవాదులు మాత్రమే

- ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్న రాజ్‌నాథ్ సింగ్
- రాత్రికి రాత్రే మన సైనికులు ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేత దాడులు



న్యూఢీల్లీ,మే7,(నిజంచెపుతాం) భారత సైనికులు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మన సైనికులు రాత్రికి రాత్రే అద్భుత పరాక్రమం ప్రదర్శించి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు.సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆరు రాష్ట్రాలు

## ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య

- దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యమైన కర్తవ్యమన్న జగన్
- ఉగ్ర చర్యలను మన రక్షణ దళాలు తిప్పికొట్టాయని వ్యాఖ్య
- వైఎసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



## కేంద్ర జల సంఘం ఛైర్మన్‌తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

**హైదరాబాద్,మే7,) తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన జల వివాదాలు, ప్రాజెక్టుల పురోగతి, నీటి కేటాయింపులపై విస్తృతంగా చర్చించారు.**



## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో ఎదురుకాల్పులు

**- ఘటనా స్థలంలో కొనసాగుతున్న కాల్పులు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

చర్ల,మే7 తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో ఈ ఉదయం భద్రతా బలగాలు మరియు మావోయిస్టుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మరణించినట్లు అధికార వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి.

**కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్...**

**22 మంది మావోలు మృతి**



# భవాని మాత ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం చేయాలి

**- ఎస్సై కస్తాల గోపికృష్ణ**
**- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక మెమొంటోలు అందజేత**
**- కోలాట బృందానికి చీరల పంపిణీ**

పెన్ పహాడ్ / ప్రజా ముచ్చట, మే 07:నిరుపేదలకు, అనాధలకు చేయూతను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం కోసం భవాని మాత ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, అదేవిధంగా వారి సేవలను మరింత విస్తృతం చేయాలని ఎస్సై కస్తాల గోపికృష్ణ, ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో గతంలో భవాని మాత కమిటీని నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ కమిటీని భవాని మాత ఫౌండేషన్ గా మార్పు చేసి ఫౌండేషన్ ను ఏర్పాటు చేయగా వారు బుధవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ గాయం సురేందర్ రెడ్డి, అధ్యక్షులు తాడూరి లింగయ్య, ఉపాధ్యక్షులు చౌగాని అంజయ్య మరో 43 మంది సభ్యుల ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక మెమొంటోలను అందజేశారు. గ్రామానికి చెందిన మహిళా కోలాట బృందం 40 మందికి చీరలను పంపిణీ చేశారు. కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలను, అనాధలను గుర్తించి వారికి సహాయం చేయడం కోసం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దీనికి ప్రతి ఒక్కరు





సహకరించాలని కోరారు. అనంతరం ఎస్సై గోపికృష్ణ, ఎంఈఓ నకిరేకంటి రవి, ఏఎన్ఎం సరిత, ఏ ఎల్ ఎమ్ నరేష్ లను ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు...

# తహసీల్దార్ కి వినతి



పాలకవీడుప్రజాముచ్చట:సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం తహసిల్దార్ పోలే కమలాకర్ కు భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్య కోసం బిజెపి మండల అధ్యక్షులు రామవత్ నరీ నాయక్ ఆధ్వర్యంలో మెమోరండం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురోజు ఉపేందర్ చారి , మాలోతు లక్ష్మణ్ నాయక్ ,లంజపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉచిత వేసవి శిక్షణశిబిరంను వినియోగించుకోవాలి

**- ఎంఈఓ ఇంజమూరికాటయ్య**



పాలకవీడుప్రజాముచ్చట:పాలకవీడు మండలంలోని విద్యార్థిని విద్యార్థులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుంచి 15 రోజుల పాటు నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరంని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య కోరారు.ఉచిత శిక్షణలో భాగంగా 6 నుండి 9 తరగతి వరకు చదివే విద్యార్థులకు ఆటలు స్పోకెన్ ఇంగ్లీష్ యోగ మొదలైన విషయాలలో ఉచితంగా శిక్షణ అందజేయనున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి నియమించిన ఇద్దరు కోఆర్డినేటర్లు వాలంటీర్లుగా ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 10:00 వరకు విద్యార్థులకు క్రీడలు,యోగ పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ యొక్క ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందనితెలిపారు.క్రీడల అనంతరం విద్యార్థులకు ప్రతిరోజు పోషకాహారంతో కూడిన స్నాక్స్ అందించబడునని,ఇట్టి సదవకాశాన్ని పాలకవీడు మండలంలో ఉన్న ఆరు




నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ వినియోగించుకోని, స్పోకెన్ ఇంగ్లీష్, యోగా,క్రీడలను నేర్చుకోవాలని మండల విద్యాధికారి కోరారు.

# యంగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సై




పెన్ పహాడ్/ ప్రజా ముచ్చట, మే 07: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ, ఎంఈఓ నకిరేకంటి రవితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలు శారీరక, మానసిక వికాసానికి, దేహదారుడ్యానికి దోహదపడతాయని, క్రీడా నైపుణ్యానికి ఉపయోగపడతాయని అన్నారు. వేసవి కాలంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఈ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకొని క్రీడలు, క్రీడాంశాలలో మంచి శిక్షణ తీసుకొని వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ శిబిరం ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, శిక్షణ ఉపాధ్యాయులు సుదర్శన్, షబానా, రాములు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం....

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ఏటూరునాగారం(ములుగు) మే7 ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్చుర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు.అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారుఅనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు.పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా



ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.భద్రాచలం శాసన సభ్యులుతెల్లం వెంకట్రావు. భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆపరేషన్ సిందూర్’పై అమిత్ షా ఫస్ట్ రియాక్షన్

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ బలగాలు ‘ఆపరేషన్ సిందూర్’ పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ చర్యతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఈ దాడులను తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి నిదర్శనంగా అభివర్ణించింది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం భారత వైమానిక దళానికి చెందిన రాఫెల్ యుద్ధ విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్, మురిద్కే, సియాల్‌కోట్‌తో పాటు పీవోకేలోని పలు ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో స్కాల్ప్, హ్యామర్ వంటి అత్యాధునిక క్షిపణులను ఉపయోగించినట్లు సమాచారం. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు కీలక కేంద్రాలైన బహావల్‌పూర్, మురిద్కేలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను దెబ్బతీయడమే ఈ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ ‘పహల్గామ్‌లో మన అమాయక సోదరుల దారుణ హత్యకు ఇది భారత్ ఇచ్చిన సమాధానం’ అని వ్యాఖ్యానించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆర్మీ, వైమానిక దళం, నౌకాదళ అధిపతులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ‘భారత్ మాతా కీ జై’ అంటూ ట్వీట్ చేశారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ‘ఉగ్రవాదంపై ప్రపంచం జీరో టాలరెన్స్ చూపాలి’ అని అన్నారు. పహల్గామ్ దాడి బాధితుల కుటుంబ సభ్యులు భారత సైన్యం చర్య పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తమకు న్యాయం జరిగిందని భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, శశి థరూర్, శివసేన (యూబీటీ) నేత ఆదిత్య థాకరే వంటి ప్రతిపక్ష నాయకులు కూడా ఈ దాడులను స్వాగతించారు. పలువురు బాలీవుడ్ ప్రముఖులు సైతం భారత సైన్యాన్ని అభినందిస్తూ ‘జై హింద్ కీ సేనా’ అంటూ సోషల్

# అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం...

అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళుళ్ళంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు. అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది "యూదు వ్యతిరేకత"ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు. అయితే ఈ "యూదు వ్యతిరేకత" అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు "యూదు వ్యతిరేకత"గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు. టఫ్ట్స్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్స్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు. ఇంతకూ "యూదు వ్యతిరేకత"ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది. కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన "ఆక్రమణ వలసవాదాన్ని" గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్ లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. "యూదు వ్యతిరేకత" వేరు. "యూదు జాత్యహంకార విస్తరణవాదం" వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్లు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద-వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ- దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా? 1960-70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు? సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా సామ్రాజ్యవాదం ఉండేదో, ఇప్పుడూ అంతే నిర్దాక్షిణ్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బలహీన పడిన సామ్రాజ్యవాదం ఆ తర్వాత కాలంలో కోలుకుని మళ్ళీ పుంజుకుంది. వియత్నాం యుద్ధంలో అమెరికా ఓడిపోయినా, సామ్రాజ్యవాదం మొత్తంగా చూసినప్పుడు తన బలాన్ని కూడగట్టుకోగలిగింది. ఒక పక్క సోవియట్ యూనియన్ నుండి సామ్రాజ్యవాదానికి తీవ్రమైన సవాలు ఎదురౌతూనే వుండేది. అయినా, ఆ సవాలును తాను తట్టుకోగలను అన్న ధీమా సంపాదించుకుంది సామ్రాజ్యవాదం. అప్పటి వైరుధ్యాలను తాను ఎదుర్కొని తనకు అనుగుణంగా మలుచుకోగలదన్న ధీమా అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఉండేదని పాల్ బేరన్, పాల్ ఎం స్వీజీ, హెర్బర్ట్ మార్కస్ వంటి మార్క్సిస్టు మేధావులు భావించారు. అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం, దానితోబాటు మొత్తం సామ్రాజ్యవాద శిబిరం ఒక సంక్షోభంలో పూర్తిగా దిగబడిపోయివుంది. ఈ పరిస్థితుల్లో తనకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా, వారందరినీ ఎలాగైనా వదిలించుకోవాలనే యావ ఈ సంక్షోభ కారణంగానే సామ్రాజ్యవాదానికి పట్టుకుంది. ఆ వ్యతిరేకత యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఉండే మేథావుల నుంచే భావాల రూపంలో వచ్చినా, దానిని సైతం సహించే పరిస్థితి సామ్రాజ్యవాదానికి లేదు. అమెరికన్ విద్యా సంస్థల క్యాంపస్‌లన్నీ ఉదారవాదులతో, వామపక్ష మూకలతో నిండిపోయి వున్నాయని, వారందరినీ వదిలించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఎక్కడికక్కడ క్యాంపస్ నిరసనకారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఈ నిర్ధారణను చాలా మంది వ్యతిరేకించవచ్చు. ఇప్పుడు

# నవ కాశ్మీరం నుంచి పహల్గాం దాకా...



జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాద దాడి భారత దేశాన్నే కాక ప్రపంచాన్నే దిగ్భ్రాంతికి గురిచేసింది. ఉగ్ర దాడిలో ఇంత పెద్ద సంఖ్యలో అమాయకులు బలికావడం ఇటీవలి కాలంలో ఇదే మొదటిసారి. ప్రకతి సౌందర్యానికి, పర్యాటకానికి పేరుగాంచిన మినీ స్విట్జర్లాండ్‌లో ఆహ్లాదకరంగా యాత్రకు వెళ్లిన పౌరులను చుట్టుముట్టి తలలో కాల్చి మరీ ప్రాణాలు తీయడం భయోత్పాతం సృష్టించడం కోసమే. మృతుల మత విశ్వాసాలను తెలుసుకొని మరీ హత్య చేశారన్నది మీడియాలో ప్రధానంగా వెల్లడవుతున్న కథనం. దీన్నిబట్టి ఇది మతపరమైన దాడిగా చిత్రించే ప్రయత్నాలు కూడా ఆయా శక్తులు తీవ్రం చేస్తున్నారు. ఈ ఘాతుకానికి కారణమైన ద రెసిస్టెన్స్ ఫోర్స్ (టి.ఆర్.ఎఫ్) లష్కరితోయిబాకు ముసుగు మాత్రమేనని నిఘా వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి జాతి, మత, కుల, సాంస్కృతిక తదితర ముద్రలతో దురభిమానాలను రగిలించి ప్రజలను విభజించటం, విద్వేషాలు పెంచడం కుటిల రాజకీయాలలో భాగమే. పహల్గాం మారణకాండ భారతదేశాన్ని దెబ్బతీయటానికి జరిగిందేగాక మతపరమైన ఉద్వేగాల వైపు మళ్ళించటం నిజంగానే ఒక పెద్ద కుట్ర. ఉగ్రవాద బృందాలలోనూ ఒక ఆదిల్ ఉండగా ఈ నరహంతకుల బారి నుంచి యాత్రికులను కాపాడేందుకు సాహసంతో ప్రాణాలర్పించిన పోనీ రైడర్ పేరు కూడా ఆదిల్. తన కొడుకు ఉగ్రవాదుల నుంచి యాత్రికులను రక్షించినందుకు గర్విస్తున్నానని ఆదిల్ తండ్రి మహమ్మద్ గొప్పగా చెప్పారు. పాకిస్తాన్ సైన్యాధిపతి జనరల్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వెంటనే ఈ ఘాతుకం జరగడం కూడా యాదృచ్ఛికం కాదు. తన మనుగడ కోసం మరోసారి కాశ్మీర్‌లో చొరబాట్ల ద్వారా తీవ్రవాదాన్ని ఎగదోసేందుకు పాకిస్తాన్ సైనిక శక్తులు ఇదే సరైన అదను అని భావించినట్టు కనిపిస్తుంది. కాశ్మీర్‌లో మా మూలనరం అలాగే ఉన్నదని జనరల్ మునీర్ ప్రకటించిన రెండు మూడు రోజుల్లోనే ఇంతటి హత్యాకాండ జరిగింది. ఎప్పుడో మహమ్మద్ అలీ జిన్నా, గోల్వాల్కర్ వంటి వారు ముందుకు తెచ్చిన ద్విజాతి సిద్ధాంతాన్ని కూడా జనరల్ మునీర్ ప్రస్తావించటం దుర్బుద్ధితోనే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రాజకీయ, ఆర్థిక, దుస్సాహస చర్యలు టారిఫ్ యుద్ధాలతో ప్రపంచం తికమక పడుతున్న సమయంలోనే-ఆ దేశ ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ పన్నెండేళ్ల తర్వాత భారత సందర్శనకు వచ్చిన సమయంలోనే ఈ అమానుషానికి పాల్పడటంలో స్పష్టమైన, కచ్చితమైన, రాజకీయ, వ్యూహాత్మక సంకేతాలు ఉన్నాయి. కాశ్మీర్‌లో పర్యాటక రంగం పునరుద్ధరణ జరగకుండా ఆదిలోనే అడ్డుకోవడం దుండగుల పథకంగా కనిపిస్తుంది. ఎందుకంటే పారిశ్రామిక, వ్యవసాయ అవకాశాలు, అభివృద్ధి లేని ఆ రాష్ట్రంలో పర్యాటకమే ప్రధాన జీవనోపాధిగా కొనసాగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు సంకేతాలు పంపడానికి కూడా టూరిస్టులపై దాడి ప్రభావం చూపుతుంది. ఇద్దరు తెలుగువారు కూడా ఈ హత్యాకాండలో బలయ్యారు. సహజంగానే భారతదేశం దీనిపై తీవ్రంగా స్పందించింది. సౌదీ అరేబియా నుంచి ముందుగానే వచ్చేసిన ప్రధాని మోడీ తగు సమాధానం ఇస్తామని ప్రకటించారు. ఆ మరుసటి రోజు బీహార్ లోని మధువనిలో రాజకీయ సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఊహించలేని స్థాయిలో తమ జవాబు ఉంటుందని హెచ్చరించారు. ఆ టెర్రరిస్ట్ గడ్డను తుడిచేస్తామని ప్రకటించారు. 1960 నుంచి మూడు యుద్ధాలు తట్టుకొని కొనసాగుతున్న సింధూ జలాల ఒప్పందం నిలిపివేస్తున్నట్లు ఇండియా ప్రకటించింది. దేశంలోని పాకిస్తానీలు వెంటనే వెనక్కి వెళ్లాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. పాక్ జాతీయుల వీసాలను రద్దు చేసింది. తమ తమ రాష్ట్రాల్లోని పాకిస్తాన్ పౌరులను గుర్తించి పంపేయాలని అధికారులను ఆదేశించింది. సైనిక దళాల ప్రధాన అధికారి ద్వివేది కాశ్మీర్‌లో పర్యటించి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సక్సేనాతో చర్చలు జరిపారు. సరిహద్దుల్లో కాల్పుల ఘటనలు, ఒక ఉగ్రవాది ఇల్లు పేల్చివేత అటు ఇటు మరికొన్ని మరణాలు సంభవించాయి. ఇందుకు ప్రతిగా పాకిస్తాన్ ప్రభుత్వం సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం అంటే యుద్ధం ప్రకటించడమేనని పాకిస్తాన్ వ్యాఖ్యానించింది. 1972 ఇందిరా గాంధీ, భుట్టోల సిమ్లా ఒప్పందం ఇరు దేశాలు సమస్యలను ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, మరో దేశానికి చోటు ఇవ్వరాదని నిర్దేశిస్తున్నది. దాని రద్దు పర్యవసానాలు చాలా వుంటాయి. అదే విధంగా పాకిస్తాన్ భారత విమానాలకు గగనతలాన్ని మూసివేసింది. అమెరికాతో సహా ఇరుగు పొరుగు దేశాలు ఉగ్రదాడిని ఖండించాయి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ రెండు దేశాలు సంయమనం చూపాలని పిలుపునిచ్చారు. ఇలా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. దేశంలో వక్ఫ్ చట్టం, ప్రార్థనా స్థలాల చట్టం మార్పులు రాజకీయ న్యాయ పోరాటాలకు దారితీస్తున్న సమయం. పెద్ద రాష్ట్రాలైన బీహార్, ఉత్తర ప్రదేశ్ తర్వాత కేరళ, బెంగాల్, గుజరాత్, తమిళనాడు వంటివి వరుసగా ఎన్నికలకు వెళుతున్న సందర్భం. ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి రాజకీయ, రాజ్యాంగ అంశాలు చర్చ నడుస్తున్న సమయం. మరీ ముఖ్యంగా కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చబడిన జమ్ముకాశ్మీర్‌లో తొలిసారిగా ఎన్నికైన ఓమర్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం హయాంలో కాశ్మీర్ జీవనాధారమైన పర్యాటక రంగం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటూ వేసవి యాత్రికుల సందడి పెరుగుతున్న సమయం. మరో రెండు మాసాల్లో జులైలో అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానుంది. మరో వంక చూస్తే పాకిస్తాన్ ఆర్థికంగా పూర్తి దివాలా తీసి రాజకీయ అస్థిరతలో అంత: కలహాల్లో చిక్కి సైన్యం పట్టు పెరుగుతున్న తరుణం. ప్రజల మద్దతుతో ఎన్నికైన ఓమర్ ప్రభుత్వం నిలదొక్కుకోవడానికి సహకరించకపోగా కేంద్రం సర్వాధికారాలు గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు పెరక్క అసంతృప్తి వ్యాపిస్తున్నదని పరిశీలకులు చెబుతూ వచ్చారు. ప్రశాంతత నెలకొనగానే కాశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర ప్రతిపత్తిని ఇస్తామని సుప్రీంకోర్టుకు పార్లమెంటుకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం దాన్ని వెంటనే అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలని ప్రజాస్వామ్య శక్తులు కోరుతూ వచ్చాయి. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో స్థానిక ప్రజల ముఖ్యంగా యువత స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు ఆటంకం కల్పించడంపై ఆందోళన వ్యక్తమవుతూ వస్తోన్న సమయంలో ఈ దాడి అనేక విధాల కాశ్మీర్‌ను మరింతగా కష్టాలపాలు చేసే ప్రమాదం పొంచి వుంది. ఈ దాడుల తర్వాత జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తూనే పూర్వపరాలను ప్రశ్నించాయి. నిఘా విభాగం నుంచి ముందస్తు సమాచారాలు అందలేదా? భద్రతా దళాలు అప్రమత్తంగా లేవా? ఇలాంటి ప్రశ్నలు వచ్చాయి. జమ్ము కాశ్మీర్ శాంతిభద్రతలు పూర్తిగా కేంద్రం అధీనంలోనే ఉన్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత రూపుదాల్చిందంటున్న నవ కాశ్మీరం (నయా కాశ్మీర్) ఒక్కసారిగా పహల్గాంకు ఎందుకు చేరిందని ప్రముఖ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశాయి వంటి వారు ప్రశ్నించారు. ఎందుకంటే పాక్ జనరల్ వ్యాఖ్యలకు ముందే ఏదో కుట్ర తలపెట్టారని కథనాలు వస్తూనే ఉన్నాయి. తాము ముందే నిఘా సమాచారం అందించినప్పటికీ భద్రతా లోపం జరిగిందని కేంద్రం చూచాయిగా అంగీకరించింది. అయితే బైసరన్ లోయకు పర్యాటకులను అనుమతిస్తున్నట్టు అధికారులు తెలియజేయలేదని వ్యాఖ్యానించింది. ఏడాది పొడుగునా జరిగే బైసరన్ పర్యాటకం గురించి ప్రత్యేకించి తెలియజేయడం ఏమీ ఉండదని రాష్ట్ర పోలీసులు చెబుతున్నారు. ఇక్కడే స్పష్టమైన సమాచారం, సమన్వయ లోపం కనిపిస్తుంది. వాస్తవానికి నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం విఫలం అయిందని అభిప్రాయం కలిగించటానికి కేంద్రం ప్రయత్నిస్తోందని కాశ్మీర్ సిపిఎం సీనియర్ నాయకుడైన యూసఫ్ తరిగామి ఆ పార్టీ 24వ మహాసభ సందర్భంగానే వ్యాఖ్యనించారు. ఇప్పుడైనా రాష్ట్రానికి పూర్తి అండదండలు ఇవ్వడం ద్వారా ప్రజలకు ఉపాధి కల్పన, విశ్వాసం పాదుకొల్పాలని రాష్ట్రంలో జరిగిన అఖిలపక్ష సమావేశం కోరింది.

# సుప్రీంకోర్టు జోలికి రాకండి

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బిజెపి నాయకులు సుప్రీంకోర్టు మీద విషపూరిత దాడిని ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలుపకుండా అడ్డుపడుతూ తమిళనాడు గవర్నర్ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పోకడల గురించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ దాడులు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నాయకత్వంలోని ధర్మాసనం వక్ఫ్ చట్టానికి సంబంధించి తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఉపరాష్ట్రపతి ధన్కర్%ె%న్యాయమూర్తులు 'ఎలాంటి జవాబుదారీతనం లేని', 'సూపర్ పార్లమెంటు'గా తయారయ్యారని ఆరోపించారు. 'వారికి ఈ దేశపు చట్టాలు వర్తించవని' వాకృచ్చారు. అంతేగాక సంపూర్ణ న్యాయం జరిపించేందుకుగాను కోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న 142 అధికరణం 'ప్రజాస్వామిక శక్తులపై అణు క్షిపణి' లాగా తయారయ్యిందని కూడా సెలవిచ్చారు. బిజెపి ఎంపి నిశికాంత్ దుబే మరింత పైత్య ప్రకోపంతో సిజెఐ సంజీవ్ ఖన్నా లక్ష్యంగా దాడి చేశారు. ఆయనే "దేశంలో అన్ని అంతర్యుద్ధాలకు" కారకుడు అవుతున్నారని దాడి చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేటట్లయితే పార్లమెంటును మూసుకోవాలని కూడా ఆ ఎంపి మాట్లాడారు. న్యాయ వ్యవస్థ, పార్లమెంటు తనకు లోబడి వుండాలని ధన్కర్, ఆయన బృందం కోరుకుంటోంది. ఇది రాజ్యాంగ నిర్దేశాలకు వ్యతిరేకమైన విషయం. చట్టసభలు రూపొందించిన శాసనాలను సమీక్షించేందుకు, అవి రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని సమీక్షించేందుకు సుప్రీంకోర్టుకు అధికారం ఉంది. రాజ్యాంగ సవరణలు కూడా దాని 'మౌలిక స్వభావం' పరిధిలో వున్నాయా అని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చు. బిజెపి, పక్షపాతంతో దానికి వంత పాడే ఉపరాష్ట్రపతి వంటి మద్దతుదారులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారంటే ఇటీవల సుప్రీంకోర్టు ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పు కారణం. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన తీర్మానాలకు అంగీకార ముద్ర వేయకుండా తొక్కి పట్టడాన్ని, తర్వాత వాటిని రాష్ట్రపతికి పంపించడాన్ని విచారించిన కోర్టు ఈ తీర్పునిచ్చింది. గవర్నర్ అనుసరిస్తున్న ఈ తీరు చట్టరీత్యా తప్పని, చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఆయన ఇలా తొక్కి పట్టిన 10 బిల్లులను ఆమోదించినట్టే పరిగణించాలని 142 అధికరణం మేరకు ప్రకటించింది. ఈ విషయం న్యాయస్థానం సరైన రీతిలో జోక్యం చేసుకుని గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ చర్యను చక్కదిద్దింది. బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలున్న చోట్ల జోక్యం చేసుకుని ఆటంకాలు కల్పించేందుకు గవర్నర్లను పనిముట్లుగా వాడుతున్న బిజెపి కి ఇది కార్యనిర్వాహక వర్గం, పార్లమెంటు అధికారాల ధిక్కారంగా కనిపించింది. కేంద్రంలోని బిజెపి నేతృత్వ ప్రభుత్వం అనుసరించే ఈ నిరంకుశ ధోరణులనే ఇప్పుడు సుప్రీంకోర్టులో జయప్రదంగా సవాల్ చేయబడ్డాయి. వక్ఫ్ చట్టంలో తప్పులువక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అధ్యక్షతన గల త్రిసభ్య ధర్మాసనం మొదట్లోనే ఆ చట్టంలోని కొన్ని అంశాలు, ఒక మత బృందానికి లేదా అల్ప సంఖ్యాకులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘించేవిగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. 'వినియోగంలో వక్ఫ్' అన్న భావనను పూర్తిగా లేకుండా చేసే తప్పు నిబంధనలను కోర్టు గమనంలోకి తీసుకుంది. ఈ చట్టం అమలుకు వచ్చేట్లయితే దీని ద్వారా ఒక్క పోటుతో వేలకు వేల వక్ఫ్ ఆస్తులు చెల్లకుండా పోతాయని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని కోర్టు ప్రశ్నించింది. దేవాలయాల ట్రస్టులు బోర్డులలో ముస్లింలను నియమించవచ్చునా అని అడిగింది. వక్ఫ్ ఆస్తులపై వివాదాల పరిష్కారంలో కలెక్టర్ల పాత్రపై కూడా ప్రశ్నలు వేసింది. ఈ విషయంలో మధ్యంతర ఉత్తర్వు రాకుండా అడ్డుకునేందుకోసమే సొలిసిటర్ జనరల్ కోర్టు తుది నిర్ణయం చేసే వరకు కేంద్రం వినియోగంలో వక్ఫ్ అన్న అంశాన్ని మార్చబోదని అధికారికంగా చెప్పారు. కోర్టు తదుపరి విచారణ మే 5వ తేదీన జరగనుంది. వక్ఫ్ చట్టంపై కోర్టు తీసుకున్న ఈ వైఖరి కరుడుగట్టిన నిశికాంత్ దుబే వంటి బిజెపి నేతలకు దురాగ్రహానికి కారణమైంది. ఉన్నత న్యాయ వ్యవస్థను బెదిరించేవిగా, ఒత్తిడి చేసేవిగా వారి వ్యాఖ్యలను చూడవలసి ఉంది. వారి మాటలను సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఖండించింది. అవి ప్రధాన న్యాయమూర్తిని అవమానించే విధంగా ఉన్నాయని పేర్కొంది. దుబేపై కోర్టు ధిక్కార చర్యల పిటిషన్‌కు అనుమతినివ్వాలని అటార్నీ జనరల్‌ను అభ్యర్థించింది. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను తన అదుపులోకి తెచ్చుకోవాలనే నిరంకుశ ప్రయాణంలో సుప్రీంకోర్టును కూడా వదిలిపెట్టడంలేదు. ఏమైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అది ఉన్నత న్యాయవ్యవస్థను పట్టుకోలేకపోయింది. అది పూర్తిగా లోబడేలా చేసుకోలేక పోయింది. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు కేంద్ర ఏజెన్సీలు లక్ష్యంగా చేసుకున్న వారి హక్కులను, బెయిల్ మంజూరును కాపాడే విధంగా తీర్పులు వెలువరించింది. దీంతోపాటు రాష్ట్రాల శాసనసభల హక్కులను కాపాడే విధంగా, గవర్నర్ల అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునే విధంగా వ్యవహరించింది. ముస్లింల హక్కులను కాలరాచే చర్యలతో కోర్టు ఏకీభవించలేదనే విధంగా కూడా సంకేతాలు వెలువడ్డాయి. వీటి ఫలితంగానే ఉన్నత న్యాయస్థానంపై మరోసారి దాడి మొదలైంది. అన్ని ప్రజాస్వామ్య శక్తులు గొంతు కలిపి న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు ముందుకు రావాల్సిన సమయం. ఇది సుప్రీంకోర్టును వదిలిపెట్టండి అని నినదించాల్సిన సమయం.